ఈనాడు | విశాఖపట్నం

సిటీ ఆదివారం 11 డిసెంబరు 2016 24 పేజీలు

# హిందీకి విశాఖ రాజధాని వంటిది : యార్లగడ్డ

ఏయూ ప్రాంగణం : హిందీయేతర ప్రాంతాల్లో అత్యధికంగా హిందీ భాషకు ఆతిథ్యం ఇచ్చిన విశాఖ నగరం హిందీకి రాజధాని అని కేంద్రీయ హిందీ సలహా సంఘ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 6 నుంచి 8 వరకు విశాఖలో జరగనున్న 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళనాన్ని పురస్కరించుకొని సన్నాహక సమావేశం న్యూయార్క్‌లో శనివారం జరిగింది. న్యూయార్క్‌లోని భారత ప్రధాన రాయబార కార్యాలయంలో ప్రధాన దౌత్యాధికారి ఎల్.టి.గైతే అధ్యక్షతన సన్నాహక సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును జ్యోతిప్రజ్వలన చేసి ఎల్.టి.గైతే ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హిందీ విభాగం 60 ఏళ్లకు ముందు నుంచి ఉందన్నారు. వందలాది పరిశోధన గ్రంథాలు, దిగ్గజ హిందీ కవులు, పండితులతో ఈ విభాగం అలరారుతోందన్నారు. విశాఖలో జరగనున్న అంతర్జాతీయ హిందీ సమ్మేళనంలో చర్చలు, ఇష్టాగోష్ఠి ద్వారా పరిష్కార మార్గాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. గీతం విశ్వవిద్యాలయంలో జరిగే హిందీ సమ్మేళనంలో తమ విశ్వవిద్యాలయాలను అనుసంధానం చేయనున్నట్లు న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పేర్కొన్నారు.



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ

---

ఆంధ్రభూమి

11-December-2016

# దక్షిణాదిన హిందీకి రాజధాని విశాఖే

★ ఏయులో 60 ఏళ్ల క్రితమే హిందీ విభాగం

★ కేంద్రీయ హిందీ సలహా సంఘ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

న్యూయార్క్, డిసెంబర్ 10: హిందీయేతర ప్రాంతాల్లో హిందీ భాషకు రాజధాని విశాఖపట్టణమేనని కేంద్రీయ హిందీ సలహా సంఘ సభ్యులు, పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాల గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వెల్లడించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆరు దశాబ్దాల క్రితమే హిందీ విభాగం ఉందనీ, వందలాది పరిశోధనా గ్రంథాలు దిగ్దంతులైన హిందీ కవులు, పండితులతో ఈ విభాగం అలరారుతోందని ఆయన విశ్లేషించారు. జనవరి 6, 7, 8 తేదీల్లో విశాఖపట్టణంలో జరిగే నాల్గవ అంతర్జాతీయ హిందీ సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా న్యూయార్క్‌లో శనివారం జరిగిన సన్నాహక సదస్సులో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మొత్తంమీద ఏకైక అధికార రాజభాషా కార్యాన్వయన సమితి (రాజభాష స్వర్ణ జయంతి భవనము) కలిగిన నగరం విశాఖపట్టణమేనని వివరించారు. హిందీ మాతృభాష ప్రాంతాల మినహా ప్రపంచ దేశాల్లో ఉంటున్న హిందీ ప్రేమికులు, భారతదేశంలో హిందీయేతర ప్రాంతాల్లో ఉంటున్న తాము హిందీ బోధనలో ఎదుర్కొంటున్న సమస్యలపై గీతం విశ్వవిద్యాలయంలో జరగనున్న అంతర్జాతీయ హిందీ సమ్మేళనంలో చర్చలు, ఇష్టాగోష్ఠుల ద్వారా పరిష్కార మార్గాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. త్రివేణి సంగమం లాంటి ఈ సమ్మేళనంలో హిందీ ప్రాంతాల్లో మాతృభాషగా హిందీ, హిందీయేతర ప్రాంతాల్లో ద్వితీయ భాషగా హిందీ, విదేశాల్లో విదేశీ భాషగా హిందీ బోధనలో ఎదురవుతున్న సమస్యలపై ప్రధానంగా చర్చించనున్నట్లు యార్లగడ్డ వివరించారు. గీతం విశ్వవిద్యాలయంలో ప్రారంభించబోయే హిందీ తరగతులతో తమ విశ్వవిద్యాలయాలను అనుసంధానం చేస్తున్నట్లు న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సమావేశంలో న్యూయార్క్ విశ్వవిద్యాలయాల విద్యావిషయక వ్యవహారాల అధ్యక్షురాలు గ్యాబ్రియెల నికిలియేవా, హిందీ సంగం ఫౌండేషన్ అధ్యక్షుడు బిజొయ్ మెహతా, ఉపాధ్యక్షురాలు పూర్ణిమా దేశాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నాల్గవ అంతర్జాతీయ హిందీ సమ్మేళనం సన్నాహక సదస్సులో జ్యోతి వెలిగిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

ఆంధ్రజ్యోతి
11 డిసెంబరు 2016



అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న యార్లగడ్డ

## జనవరి 6న విశాఖలో అంతర్జాతీయ హిందీ సమ్మేళనం

- న్యూయార్క్ సదస్సులో యార్లగడ్డ

గుంటూరు/న్యూఢిల్లీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జనవరి 6 నుంచి విశాఖలో నాలుగో అంతర్జాతీయ హిందీ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర హిందీ సలహాసంఘ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. న్యూయార్క్‌లో శుక్రవారం జరిగిన హిందీ సమ్మేళన సన్నాహక సదస్సుకు యార్లగడ్డ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6, 7, 8న గీతం విశ్వవిద్యాలయం వేదికగా విశాఖలో సమ్మేళనం జరుగుతుందన్నారు. హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖ అని, దానికి గల కారణాలను విశ్లేషిస్తూ ఆంధ్ర వర్సిటీలో హిందీ విభాగం 60 ఏళ్ల నుంచి కొనసాగుతుందన్నారు.

సాక్షి
ఆదివారం । డిసెంబర్ । 11 । 2016

## హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖ

### కేంద్రీయ హిందీ సమితి సభ్యుడు యార్లగడ్డ

**సాక్షి, న్యూఢిల్లీ:** హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖపట్నం అని కేంద్రీయ హిందీ సమితి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అభిప్రాయపడ్డారు. జనవరి 6 నుంచి మూడు రోజులపాటు విశాఖలోని గీతం విశ్వ విద్యాలయంలో నిర్వహించనున్న నాలుగో అంతర్జాతీయ హిందీ సమ్మేళనానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని న్యూయార్క్‌లోని భారత దౌత్య కార్యాలయంలో నిర్వహించారు.



**సమావేశంలో మాట్లాడుతున్న యార్లగడ్డ**

సమావేశంలో పాల్గొన్న యార్లగడ్డ మాట్లాడుతూ.. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హిందీ విభాగం 60 ఏళ్లకుపైబడి ఉందని, వందలాది పరిశోధనా గ్రంథాలు, హిందీ కవులు, పండితులతో ఈ విభాగం అలరారుతోందన్నారు. హిందీయేతర ప్రాంతాల్లో ఉంటున్న తాము హిందీ బోధనలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమ్మేళనంలో చర్చించనున్నట్టు యార్లగడ్డ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్

# హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖపట్టణమే

## న్యూయార్క్‌లో జరిగిన 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళన సన్నాహక సదస్సులో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



ప్రసంగిస్తున్న యార్లగడ్డ

(ప్రత్యేక ప్రతినిధి)

పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాల గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యుడు, కేంద్రీయ హిందీ సలహా సంఘ సభ్యుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన వచ్చే నెల 6,7,8 తేదీల్లో గీతం విశ్వవిద్యాలయ వేదికగా విశాఖపట్నంలో 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని న్యూయార్క్‌లోని భారత దౌత్యకార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. భారత ప్రధాన దౌత్యాధికారి ఎల్.టీ.గైతే అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి లక్ష్మీప్రసాద్ ముఖ్యతిథిగా హాజరు అయి ప్రసంగించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ, హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖపట్నమేనని వెల్లడించారు. ఇందుకు గల కారణాలను విశ్లేషిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హిందీ విభాగం 60ఏళ్లకు పైబడి ఉన్నదని, వందలాది పరిశోధనా గ్రంథాలు, దిగ్దంతులైన హిందీ కవులు, పండితులతో ఈ విభాగం అలరారుతోందని తెలిపారు. భారత దేశం మొత్తమ్మీద ఏకైక అధికార రాజభాషా కార్యాన్వయన సమితి (రాజభాష స్వర్ణ జయంతి భవనము) కలిగిన నగరం విశాఖపట్నమేనని వివరించారు. హిందీ మాతృభాష ప్రాంతాల మినహా ప్రపంచదేశాల్లో ఉంటున్న హిందీ ప్రేమికులు, భారతదేశంలో హిందీయేతర ప్రాంతాల్లో ఉంటున్న తాము హిందీ బోధనలో ఎదుర్కొంటున్న సమస్యలపై గీతం విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళనంలో చర్చలు, ఇష్టాగోష్టుల ద్వారా పరిష్కార మార్గాల అన్వేషణకు పెద్దసంఖ్యలో తరలిరావల్సిందిగా విజ్ఞప్తి చేశారు. త్రివేణి సంగమం లాంటి ఈ సమ్మేళనంలో హిందీ ప్రాంతాల్లో మాతృభాషగా హిందీ, భారతదేశంలో హిందీయేతర ప్రాంతాల్లో ద్వితీయ భాషగా హిందీ, విదేశాల్లో విదేశీ భాషగా హిందీ బోధనలో ఎదురవుతున్న సమస్యలపై ప్రధానంగా ఈ సదస్సులో చర్చలు జరుగుతాయని యార్లగడ్డ వివరించారు. గీతం విశ్వవిద్యాలయంలో ప్రారంభించబోయే హిందీ తరగతులతో తమ విశ్వవిద్యాలయాను అనుసంధానం చేస్తున్నట్లు న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యూయార్క్ విశ్వవిద్యాలయ విద్యావిషయిక వ్యవహారాల అధ్యక్షురాలు గాబ్రియెల నికిలియేవా, హిందీ సంగం ఫౌండేషన్ అధ్యక్షుడు బిజొయ్ మెహతా, ఉపాధ్యక్షురాలు పూర్ణిమా దేశాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న న్యూయార్క్ దౌత్య కార్యాలయ ప్రధాన దౌత్యాధికారి ఎల్.టీ.గైతే

# Yarlagadda to take part in Hindi meet in U.S.

**VISAKHAPATNAM:** Chairman of the organising committee of the international Hindi conference and chairman of Loknayak Foundation Yarlagadda Lakshmi Prasad will participate in a function organised by Hindi Sangam Foundation of the U.S. on Friday. It is hosted as a prelude to the meet to be held in Visakhapatnam in January.

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!

11 డిసెంబర్ 2016

# విశాఖలో అంతర్జాతీయ హిందీ సమ్మేళనం

## ● జయప్రదం చేయాలని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** వివిధ దేశాలలోని హిందీ ప్రేమికులు, భారత్‌లోని హీందీయేతర ప్రాంతాల్లో నివశించే వారికి హిందీ బోధనలో ఎదురౌతున్న సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వే షించే లక్ష్యంతో వచ్చేనెల 68 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహి స్తున్న నాల్గవ అంతర్జాతీయ హిందీ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కేంద్రీయ హిందీ సలహా సంఘం సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



జ్యోతిప్రజ్వాలన చేస్తున్న న్యూయార్క్ దైత్యాధికారి ఎల్‌టీగైతే

శుక్రవారంనాడు న్యూయార్క్‌లోని భారత దౌత్య కార్యాలయంలో ఈ అంతర్జాతీయ హిందీ మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. విదేశాలలో విదేశీ భాషగా, దేశంలోని హిందీయేతర ప్రాంతాలలో ద్వితీయ భాషగా, హిందీ ప్రాంతాలలో మాతృ భాషగా హిందీ బోధనలో ఎదురౌతున్న సమస్యలే ఈ మహా సభలో ప్రధాన చర్చనీయాంశాలుగా ఉంటాయని యఆయన తెలిపారు. భారత్‌లోని హిందీయేతర ప్రాంతాలలో హిందీకి రాజధాని విశాఖపట్నం కావడం వల్లనే ఈ మహాసభను విశాఖలోని గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో ప్రారంభించనున్న హిందీ తరగతులతో తమ విశ్వవిద్యాలయాలను అనుసంధా నం చేస్తామని న్యూయార్క్, కొలంబియా యూనివర్శిటీల ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రకటించారు. న్యూయార్క్ విశ్వవిద్యాలయ విద్యాసంబంధ వ్యవహారాల అధ్యక్షురాలు గాబ్రియేల్ నికిలియేవా, హిందీ సంగం ఫౌండేషన్ అధ్యక్షుడు బిజయ్ మెహతా, ఉపాధ్యక్షురాలు పూర్ణిమా దేశాయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# న్యూయార్క్ పర్యటనలో యార్లగడ్డ

Prof.Yarlagadda Lakshmi Prasad, Padma Bhushan Awardee, is visiting New York, NY from the 9th till 13th December 2016 to participate as Chief Guest at a function of Hindi Professionals and Supporters of United States to promote the proposed International Hindi Conference to be held during January, 2017 in Visakhapatnam. The Hindi Sangam Foundation of United States of America is organizing the Kick off event of the mega Fourth International Hindi Conference at Office of Consulate General of India in New York on Friday, 9th December. The Fourth International Hindi Conference will be held in Visakhapatnam during 6-8 January, 2017. Prof.Lakshmi Prasad is the Chairman of the Organising Committee of the International Hindi Conference. Professor Gabriela Nikllieva, of New York University will deliver key note address and Mr.L.T.Ngaihte, Consul and Head of Press, Information, Culture and Community Affairs of Consulate General of India, will preside over the function.

---

# హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖపట్టణమే

* న్యూయార్క్‌లో జరిగిన 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళన సన్నాహక సదస్సులో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాల గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యులు, కేంద్రీయ హిందీ సలహా సంఘ సభ్యులు డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన వచ్చే నెల 6,7,8 తేదీల్లో గీతం విశ్వవిద్యాలయ వేదికగా విశాఖపట్నంలో 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని న్యూయార్క్‌లోని భారత దౌత్యకార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించారు. భారత ప్రధాన దౌత్యాధికారి ఎల్.టీ.గైతే అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి లక్ష్మీప్రసాద్ ముఖ్యతిథిగా హాజరు అయి ప్రసంగించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ హిందీయేతర ప్రాంతాల్లో హిందీకి రాజధాని విశాఖపట్నమేనని వెల్లడించారు. దానికి గల కారణాలను విశ్లేషిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హిందీ విభాగం 60ఏళ్లకు పైబడి ఉన్నదని, వందలాది పరిశోధనా గ్రంథాలు, దిగ్గంతులైన హిందీ కవులు, పండితులతో ఈ విభాగం అలరారుతోందని తెలిపారు. భారతదేశం మొత్తమ్మీద ఏకైక అధికార రాజభాషా కార్యాన్వయన సమితి (రాజభాష స్వర్ణజయంతి భవనము) కలిగిన నగరం విశాఖపట్నమేనని వివరించారు. హిందీ మాతృభాష ప్రాంతాల మినహా ప్రపంచదేశాల్లో ఉంటున్న హిందీ ప్రేమికులు, భారతదేశంలో హిందీయేతర ప్రాంతాల్లో ఉంటున్న తాము హిందీ బోధనలో ఎదుర్కొంటున్న సమస్యలపై గీతం విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 4వ అంతర్జాతీయ హిందీ సమ్మేళనంలో చర్చలు, ఇష్టాగోష్టుల ద్వారా పరిష్కార మార్గాల అన్వేషణకు పెద్దసంఖ్యలో తరలిరావల్సిందిగా విజ్ఞప్తి చేశారు. త్రివేణి సంగమం లాంటి ఈ సమ్మేళనంలో హిందీ ప్రాంతాల్లో మాతృభాషగా హిందీ, భారతదేశంలో హిందీయేతర ప్రాంతాల్లో ద్వితీయ భాషగా హిందీ, విదేశాల్లో విదేశీ భాషగా హిందీ బోధనలో ఎదురవుతున్న సమస్యలపై ప్రధానంగా చర్చలు నిర్వహిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. గీతం విశ్వవిద్యాలయంలో ప్రారంభించబోయే హిందీ తరగతులతో తమ విశ్వవిద్యాలయాను అనుసంధానం చేస్తున్నట్లు న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యూయార్క్ విశ్వవిద్యాలయ విద్యావిషయిక వ్యవహారాల అధ్యక్షురాలు గాబ్రియెల నికిలియేవా, హిందీ సంగం ఫౌండేషన్ అధ్యక్షుడు బిజొయ్ మెహతా, ఉపాధ్యక్షురాలు పూర్ణిమా దేశాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

चतुर्थ अंतर्राष्ट्रीय हिन्दी सम्मेलन 2017

Fourth International Hindi Conference

January 6TH - 8TH, 2017

GITAM UNIVERSITY, Gandhi Nagar Campus, Rushikonda, Visakhapatnam - 530045, Andhra Pradesh, INDIA

Dr. Bijoy Mehta, Chairman, and Mrs. Purnima Desai, Vice-Chair,
Hindi Sangam Foundation
Cordially invite
HINDI PROFESSIONALS AND SUPPORTERS of United States

AT THE
KICK-OFF EVENT
OF

# चतुर्थ अंतर्राष्ट्रीय हिंदी सम्मलेन
# विशाखापट्टणम, जनवरी 6-8, 2017
# The Fourth International Hindi Conference, Vishakhapatnam, January 6-8, 2017

VENUE
Consulate General of India, 3 East 64th Street
(Between 5th and Madison Avenues), New York, NY 10065.

ON
FRIDAY, DECEMBER 9, 2016
Time
6-8 PM
(Refreshments will be served)

Chief Guest
Professor Laxmi Prasad Yarlagadda, Padma Bhushan Awardee, Chairman, Organizing Committee, International Hindi Conference, 2017, and President, Lok Nayak Foundation, Vishakhapatnam, India
Key-note speaker
Professor Gabriela Nik Ilieva, New York University, Chairperson, Academics Committee
Presided by
Honorable HOC, Mr. L. T. Ngaihte, Consul & HOC (Press, Information, Culture & Community Affairs), Consulate General of India, New York

RSVP by December 2, 2016
Mr. Ashok Ojha
Coordinator, International Hindi Conference, 2017
Email: hindiconferencenyc2014@gmail.com


चतुर्थ अंतर्राष्ट्रीय हिन्दी सम्मेलन 2017
Fourth International Hindi Conference
स्वागत
चतुर्थ अंतर्राष्ट्रीय हिंदी सम्मलेन
विशाखापट्टणम
जनवरी 6-8, 2017
Welcome
KICK OFF MEET
The Fourth International Hindi Conference
Vishakhapatnam, India
January 6-8, 2017

















